# డిఎంఈ సార్.. ఆదిలాబాద్ రిమ్స్ వైపు చూడండి

### రిమ్స్ ఆదిలాబాద్ ఔట్సోర్సింగ్
### ఉద్యోగులకు వేతనాలు రాక ఇబ్బందులు
### నెలలు గడుస్తున్న వేతనాలు సున్నా
### చేతులెత్తేసిన కాంట్రాక్ట్ ఏజెన్సీలు
### రెన్యువల్ లేకనే ఆగిన వేతనాలు
### మరో రెండు రోజుల్లో పాఠశాలలు ప్రారంభం
### ఏజెన్సీ రెన్యువల్ ఇవ్వరు... కొత్త ఏజెన్సీ నోటిఫికేషన్ వేయరు
### ఇది అదిలాబాద్ జిల్లా రిమ్స్ పరిస్థితి




ఆదిలాబాద్, : ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో వివిధ క్యాడర్లో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు అందక అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో వేతనాలు రెగ్యులర్ గా వచ్చేవి కానీ మార్చి నెల పూర్తి అయిన తర్వాత వేతనాలు రావడం లేదు. ఏజెన్సీ వాళ్లని అడుగుతే మాకు అధికారుల నుంచి రెన్యూవల్ లెటర్ ఇస్తే వేతనాలు వేస్తామని చెప్తున్నారు. కానీ డిఎంఈ మాత్రం కొత్త ఏజెన్సీలకు నోటిఫికేషన్ ఇవ్వడం లేదు పాతవి రెన్యువల్ చేయడం. వేతనాల గురించి తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ డీఎంఈ కి ఆరోగ్యజ్యోతి ఎడిటర్ ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు?.. రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు రాక ఇబ్బందులు పడుతూ ఉంటే ప్రభుత్వ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని.. ఆ నోట ఈ నోట వినిపిస్తూనే ఉన్నాయి. ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మాత్రం అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదేమని ఉద్యోగులు ఎవరిని అడిగే పరిస్థితి లేదు. ఉన్నతాధికారులు స్పందించక లేకపోవడం వల్ల ఏజెన్సీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు మాత్రం అష్ట కష్టాలు పడుతున్న అధికారులు మాత్రం స్పందించడం లేదు. ఏజెన్సీల గడువు ముగిసి ఏళ్లు గడుస్తున్నా రాష్ట్రస్థాయిలో మాత్రం రెన్యువల్ చేస్తూ వస్తున్నారు. ఈ ఏడాది మరి రెన్యువల్ ఎందుకు చేయలేదు నిబంధనల ప్రకారం ఏజెన్సీ సమయం ముగిసిన తర్వాత కొత్త టెండర్లు పిలవాలి?..కొత్త టెండర్ల మాట దేవుడు ఎరుగు వారికి ఇస్తూ ఇస్తూ వస్తున్నారే తప్ప కొత్త టెండర్లు మాత్రం వేయటం లేదు.ఏజెన్సీల రెన్యువలా లేక.. కొత్త టెండర్ల..ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రి మరియు వైద్య కళాశాల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో గత కొన్ని సంవత్సరాలుగా ఏజెన్సీ ల ద్వారా ఉద్యోగులకు వేతనాలు వేసేవారు గడువు ముగిసినప్పటికీ వాటిని రెన్యువల్ చేస్తూ వస్తున్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు.. కానీ ఈ సంవత్సరం మాత్రం ఇంతవరకు ఏజెన్సీలు కొనసాగించాలా లేక తొలగించి కొత్త టెండర్లు వేస్తారో అన్న విషయం ఎవరికీ అర్థం కాని రీతిలో ఉంది. ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకున్నట్లయితే ఉన్న ఏజెన్సీల ద్వారా నా లేక కొత్త ఏజెన్సీల ద్వారానైనా వేతనాలు ఉద్యోగులకు అర్చ అవకాశాలు ఉన్నాయి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్ల రిమ్స్ కళాశాల ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పనిచేస్తున్న వివిధ ఉద్యోగులు దాదాపు 400కు పైగా మంది ఉద్యోగులకు వేతనాలు రాక అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెన్యూవల్ రానప్పుడు ఏజెన్సీలు పని ఎందుకు చేయాలి?..రాజీవ్ గాంధీ ఇన్స్టాప్ మెడికల్ సైన్సెస్ కళాశాల మరియు ఆస్పత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో ఔట్సోర్సింగ్ ఏజెన్సీ కింద పని చేస్తున్న ఏజెన్సీలకు రెన్యూవల్ ప్రభుత్వం ఇవ్వని సమయంలో వారు ఎందుకు పని చేయాలి?.. వారు పని చేస్తే మరి వేతనాలు ఉద్యోగులకు చెల్లించాలి కదా?.. మాకు రెన్యువల్ కాలేదు మేము పనిచేయము అని డైరెక్టర్ గారికి ఏదైనా లెటర్ ఇచ్చారా?.. అంటే సమాధానం దొరికే అవకాశాలు లేవు?.. ఏజెన్సీ నిర్వహణ కరెక్ట్ గానే ఉంటుంది ఉద్యోగులకు వేతనాలు ఇవ్వమంటే మాత్రంరెన్యువల్ కాలేదనే సమాధానం ఉద్యోగులతో చెబుతున్నట్టు విశ్వాసనీయ సమాచారం?.. ఏజెన్సీ రెన్యూవల్ కానప్పుడు ఏజెన్సీలకు సంబంధించిన అటెండెన్స్ ఎందుకు ఏజెన్సీల ద్వారా కార్యాలయంలో సబ్మిట్ చేస్తున్నారు?.. ఏజెన్సీలకు సంబంధించిన బాగోగులాన్ని ప్రైవేటు సూపర్వైజర్ల ద్వారా పనులు చేస్తున్నారు?... మరి అలాంటప్పుడు ఉద్యోగులకు వేతనాలు తప్పేముంది?.. ఒకవేళ ఏజెన్సీలు రెన్యువల్ అయితే మాత్రం మార్చి నెల నుంచి కంటిన్యూగా ఉన్నాము అని చెప్పవు అవకాశం కూడా లేకపోలేదు ఏజెన్సీలకు?.. ఏజెన్సీలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన అటెండెన్స్ సబ్మిట్ చేసినప్పుడు వేతనాలు కూడా ఇవ్వాల్సిన బాధ్యత ఏజెన్సీలపై ఉంది?.. కానీ ఈ విషయం అడగటానికి ఉన్నతాధికారులు ముందుకు రావడం లేదు ఉద్యోగులు ముందుకు రావటం లేదు?.. ఏం జరుగుతుందో వేచి చూడాలి మరి మనం?...వేతనాలు ఇవ్వక చేతులెత్తేసిన కాంట్రాక్ట్ ఏజెన్సీలు,?రిమ్స్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన వేతనాలు ఇవ్వలేక చేతులు ఎక్కిస్తున్నారు. ఇదేమని కొంతమంది ఉద్యోగులు ఏజెన్సీలను అడగగా వేతనం ఇవ్వాలంటే మా ఏజెన్సీలు ఉంటాయో లేదో తెలవదు ఒకవేళ అధికారులు లేక ద్వారా మాకు వేతనాలు వెయ్యమని ఇచ్చినట్లయితే మేము వేతనాలు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఒక ఏజెన్సీ కి చెందిన యజమాని చెప్పినట్టు ఆరోగ్యజ్యోతి దృష్టికి వచ్చింది. రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాల మరియు ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి నా వేతనాల గురించి తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ డి ఎం ఈ కి ఆరోగ్య జ్యోతి ఎడిటర్ ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. అంతేకాకుండా రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాల

# 100 పడకల ఆస్పత్రి ప్రారంభానికి సిద్ధం అవుతున్న భవనం

### పూర్తిస్థాయిలో సిబ్బంది నియామకం
### వారం వారం పర్యవేక్షిస్తున్న మంత్రి నిమ్మల
### ఆగస్టులో ముఖ్యమంత్రి చంద్రబాబుచే ప్రారంభించడానికి ఏర్పాట్లు

పాలకొల్లు,: ప్రభుత్వాసుపత్రి భవన నిర్మాణ పనులు గతంలో టీడీపీ ప్రభుత్వ పాలనలో ప్రారంభించగా 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. భవన నిర్మాణ పనులు అంతంతమాత్రంగా జరిగాయి. తిరిగి 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోపాటు నిమ్మల రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రిగా నియమితులు కావడంతో ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. వంద పడకల ఆస్పత్రిలో ఆధునిక వసతులు ఏర్పాటు చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రి గుమ్మం వద్దకే తీసుకుని రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఆసుపత్రిని ఆగస్టులో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆసుపత్రిలో అన్ని విభాగాల వైద్యసేవలు అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నారు. ఇటీవల డయాలసిస్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. 138 మంది సిబ్బందిప్రస్తుతం ఆసుపత్రిలో 138 మంది సిబ్బంది సేవలందిస్తున్నారు. సూపరింటెండెంట్, ఆర్ఎంవోతోపాటు ముగ్గురు గైనకాలజిస్టులు సహా 18 మంది వైద్యులు ఉన్నారు. 40 మంది నర్సింగ్ సిబ్బంది, ఎంఎన్ఓలు 15 మంది, ఆరోగ్యశ్రీ సిబ్బంది ఆరుగురు, ల్యాబ్ టెక్నీషియన్స్, బ్లడ్ టెస్టింగ్ తదితరులు మరో 12 మంది శానిటేషన్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది ఐదుగురు, ఆఫీసు సిబ్బంది ఆరుగురు ఉన్నారు.పాలకొల్లులో 100 పడకల ఆసుపత్రి ప్రారంభమైతే జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలతోపాటు కోనసీమ జిల్లాలోని మరో నాలుగు నియోజకవర్గాల ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయి. పాలకొల్లు మీదుగా జాతీయ రహదారి వెళుతుండటంతో రోడ్డు ప్రమాదాలు జరిగితే క్షతగాత్రులకు తక్షణ వైద్య సహాయం కూడా అందుబాటులోకి వస్తుంది.

# బస్తీ దవాఖానాల్లో మళ్లీ జీతాల సంక్షోభం.

### 2 నెలలుగా వేతనాలు అందక ఉద్యోగుల వెతలు




జూబ్లీహిల్స్,: బస్తీ దవాఖానాలలో మళ్లీ జీతాల సంక్షోభం మొదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా బస్తీ దవాఖానాలలో గత 2 నెలలుగా జీతాలు రావడం లేదు. ప్రతి బస్తీ దవాఖానాలో ఒక మెడికల్ ఆఫీసర్, ఒక స్టాఫ్ నర్స్, ఒక సపోర్టింగ్ స్టాఫ్ ఉంటారు. అయితే గత 2 నెలలుగా వీరికి వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. నెలంతా కష్టపడి కొలువులు చేస్తూ 10 వ తారీఖు వరకు జీతాలు పడకపోతేనే ఇబ్బందులు పడే ఉద్యోగులకు 2 నెలల 10 రోజులు గడిచినా జీతం ఊసే లేకపోవడంతో ఉసూరుమంటూ ఉద్యోగాలు చేస్తున్నారు. పేద ప్రజలకు ఆరోగ్య భరోసా ఇస్తూ.. నిత్యం రోగులకు సేవలందిస్తూ.. ఆరోగ్య తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న బస్తీ దవాఖానలపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్న విమర్శలు వస్తున్నాయి. వైద్య రంగంలో కీలకంగా వున్న బస్తీ దవాఖానాలను పట్టించుకోక పోవడంతో గతంలో కూడా సంబంధిత వైద్యులు రోడ్డెక్కిన సందర్భాలున్నాయి.

**నలిగిపోతున్న వేలాది మంది వైద్యులు.. సిబ్బంది..**

బస్తీ దవాఖానాలలో గత 2 నెలలుగా వేతనాలు అందక వేలాది మంది ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ జిల్లాలో 169 బస్తీ దవాఖానాలలో 1 మెడికల్ ఆఫీసర్, 1 స్టాఫ్ నర్స్, 1 సపోర్టింగ్ స్టాఫ్ తో కలుపుకుని 500 మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో సుమారు 300.. రాష్ట్ర వ్యాప్తంగా 450 బస్తీ దవాఖానాలున్నాయి. ఆయా దవాఖానాలలో 1300 మందికి పైగా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది వేతనాల వెతలతో అల్లాడిపోతున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం వీరిని పట్టించుకోక పోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.ఉద్యోగులకు సమస్యలు వస్తే ఉద్యోగ సంఘాలు.. జూనియర్ డాక్టర్లకు అన్యాయం జరిగితే జూడాల ఆర్గనైజేషన్ లు కదిలి వస్తాయి.. కానీ బస్తీ దవాఖానాలకు ఒక యూనియన్ కానీ ఇతర సంఘాలు కానీ లేకపోవడంతో వేతనాల సమస్యలను ఎవరికీ చెప్పుకోలేని స్థితిలో వున్నారు. అమ్మ అయినా అడగనిదే అన్నం పెట్టదంటారు. ఇక బస్తీ దవాఖానాల తరపున అడిగే వారు లేకపోవడంతో ఈ విషయం అధికారులకు చెప్పుకునే వారు కరువయ్యారు. గతంలో బస్తీ దవాఖానాలలో జీతాలు రాక తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయానికి చేరుకుని అక్కడ సమీక్ష సమావేశానికి హాజరైన వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి తమ గోడును వెళ్లబోసుకున్న వైద్యులతో మీకు ఇన్ని నెలల నుంచి జీతాలు రావడం లేదని నాకు తెలియదని ఆమాత్యులు తాపీగా సెలవిచ్చారు. ఇన్ని నెలలుగా జీతాలు ఇవ్వకుండా ఉద్యోగులు ఏమి తింటున్నారు.. ఎలా పనులు చేస్తున్నారు అని అడిగే వారు లేకపోవడంతో బస్తీ దవాఖానాలలో నాణ్యమైన వైద్య సేవలు సైతం కరువయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బస్తీ దవాఖానాలకు వేతనాలు విడుదల చేసి ఆదుకోవాలని సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది కోరుతున్నారు.

# 146 కోట్లకు భారత జనాభా.

### తగ్గిన ఫెర్టిలిటీ రేటు: ఐక్యరాజ్యసమితి నివేదిక



న్యూఢిల్లీ,: ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. 2025లో భారత జనాభా 146 కోట్లుగా ఉంటుందని యునైటెడ్ నేషన్స్ డెమొగ్రాఫిక్స్ రిపోర్ట్ పేర్కొంది. అయితే ఇదే సమయంలో ఒక ఆందోళనకరమైన విషయాన్ని కూడా రిపోర్ట్ బయపపెట్టింది. ప్రస్తుతం భారతదేశంలో సంతానోత్పత్తి రేటు భర్తీ రేటు కంటే తక్కువగా ఉందంది. అంటే చనిపోతున్న వ్యక్తుల స్థానంలో కొత్తగా పుడుతున్న వారి సంఖ్య తక్కువగా ఉందని ఇది సూచిస్తుంది. భారతదేశం సంతానోత్పత్తి రేటును తగ్గించడంలో భారీ పురోగతి సాధించిన సంగతి తెలిసిందే. 1970లో దాదాపు ఐదుగురు పిల్లలు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆ సంఖ్య కుటుంబంలో ఇద్దరు పిల్లలు తగ్గింది.ది రియల్ ఫెర్టిలిటీ క్రైసిస్ పేరుతో రూపొందించిన రిపోర్టులో కీలక గణాంకాలను పంచుకుంది. దేశంలో మహిళలకు సంతానోత్పత్తి రేటు 1.9 శాతంగా ఉందని వెల్లడించగా.. ఇది భర్తీ రేటు 2.1 కంటే తక్కువని తేలింది. ఈ పరిస్థితి కారణంగా జనాభా తగ్గుదల ప్రారంభమౌతుందని నిపుణులు చెబుతున్నారు. ఇక్కడ ఒక గమనించదగిన శుభవార్త ఏంటంటే.. ఫెర్టిలిటీ రేటు తగ్గినప్పటికీ ఇండియాలో యువ జనాభా సంఖ్య ఎక్కువగానే ఉన్నట్లు నివేదిక చెబుతోంది.మొత్తం జనాభా విభజన.. 0-14 ఏళ్ల మధ్య వయస్కులు 24 శాతం 10-19 ఏళ్ల మధ్య వయస్కులు 17 శాతం10-24 ఏళ్ల మధ్య వయస్కులు 26 శాతం దేశ జనాభాలో పనిచేసే వయస్సు వారు 68 శాతం దేశంలో వృద్ధుల సంఖ్య 7 శాతంఇక ఆయుర్దాయం విషయానికి వస్తే పురుషులు సగటున 71 సంవత్సరాలు జీవిస్తుండగా.. మహిళల విషయంలో ఇది కొద్దిగా ఎక్కువగా 74 ఏళ్లుగా ఉంది. రానున్న 40 ఏళ్ల పాటు కూడా భారత జనాభా పెరుగుతూనే ఉంటుందని నివేదిక అంచనా వేసింది. ఈ కాలంలో భారత జనాభా 170 కోట్లకు చేరుకోవచ్చని నివేదిక అంచనా వేసింది. ఆ తర్వాత క్రమంగా జనాభా తగ్గుతుందని వెల్లడించింది.

# మీకు ఆరోగ్యం ఇస్తున్నాం.. మా సంగతేంటో

**ఈఎస్ఐ అమలు కాక ఇక్కట్లు**

**ఆరోగ్యశ్రీకి దూరందూరం**

**పీఎఫ్‌కు కట్..కట**

**ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వెతలు**



కొవ్వూరు,(ఆరోగ్యజ్యోతి): చెత్తను చూస్తే దగ్గరికే వెళ్లరు..ముక్కున ఖర్చీఫ్ పెట్టు కుని దూరంగా వెళ్లిపోతారు..ఎందుకంటే ఏ రోగం తమకు అంటుకుటుందోనని భయం.. అటువంటిది ఆ చెత్తను తరలించి.. వీధులను శుభ్రంగా ఉంచే వాహనడ్రైవర్లకు మాత్రం ఆరో గ్య భద్రత కరువైంది. దీంతో అనారోగ్యం పాలవుతున్నా పట్టించుకునేవారే కరవవుతు న్నారు. రాష్ట్రవ్యాప్తంగా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో సుమారు 10 వేల మంది డ్రైవర్లు అవుట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 42 మంది ఉన్నారు. వీరందరికి 2024 జనవరిలో వైసీపీ ప్రభుత్వం రూ.24,500 చొప్పున వేతనాలు పెంచింది. అయితే ఈఎస్ఐ పరిధి రూ.21 వేలు కావడంతో ఆగిపోయింది. ఈఎస్ఐ లేకపోవడం, ప్రభుత్వం హెల్త్ అలవెన్స్‌లు చెల్లించడంలేదు.. అంతేకాకుండా ఆరోగ్య శ్రీ అమలు కావడంలేదు.దీంతో డ్రైవర్లు, వారి కుటుం బా లు ఆరోగ్య భద్రతపై ఆందోళన చెందుతున్నా రు.ఏదైనా అనారోగ్యానికి గురైతే ప్రైవేటు ఆసు పత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని వా పోతున్నారు.మరో పక్క పీఎఫ్ పాత వేతనం రూ.15 వేలకు మాత్రమే 12 శాతం చొప్పున రూ.1800లు, ప్రొఫెషనల్ టాక్స్ రూ.200లు కలిపి రికవరీ చేస్తూ ఒక్కొక్క ఉద్యోగి నుంచి రూ.2వేలు చొప్పున కట్ చేస్తున్నారు. రూ.24,500ల పూర్తి వేతనంపై పీఎఫ్ రికవరి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యో గులుగా పరిగణించడంతో కనీస వేతనాలు అమలు కాకపోగా ప్రభుత్వ సంక్షేమ ప?థకాలు అందడం లేదు. పెరుగుతున్న ధరలతో కుటుంబపోషణ కష్టసాధ్యంగా మారిందని కన్నీ టి పర్యంతమవుతున్నారు.కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ ప?థకాలను వర్తింపచేయాలని కోరుతున్నారు. గత 18 నెలలుగా యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరినా ఫలితం లేదని వా పోతున్నారు.కూటమి ప్రభుత్వంలో న్యాయం చేయాలని ఎమ్మెల్యేలను వేడుకుంటున్నారు.

# ప్రభుత్వ డాక్టర్‌కు ఊరట.. సీఎం జోక్యంతో తప్పిన సస్పెన్షన్ ముప్పు



ఇంటర్నెట్ డెస్క్: గోవా ఆరోగ్య శాఖా మంత్రి విశ్వజిత్ రాణె ఆగ్రహానికి గురైన ప్రభుత్వ డాక్టర్ రుద్రేశ్‌కు ఊరట లభించింది. సీఎం ప్రమోద్ సావంత్ జోక్యంతో ఆయనకు సస్పెన్షన్ ముప్పు తప్పింది. డా. రుద్రేశ్‌ను సస్పెండ్ చేయబోమని సీఎం ఆదివారం పేర్కొన్నారు. 'డా.రుద్రేశ్ కుట్టికార్‌ను సస్పెండ్ చేయబోమని గోవా ప్రజలకు భరోసా ఇస్తున్నాను' అని సీఎం తెలిపారు. ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం, మెడికల్ టీమ్ కట్టుబడి ఉందని అన్నారు. ప్రజల జీవితాలను కాపాడుతున్న వైద్యులు, వైద్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.డా.రుద్రేశ్ కుట్టికార్ గోవా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి విశ్వజిత్ ఆ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలకు వచ్చారు. ఓ వైద్యుడు పేషెంట్‌లకు అందుబాటులో ఉండేందుకు నిరాకరించారన్న ఫిర్యాదు అందడంతో మంత్రి ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా డా.రుద్రేశ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.'మీరు నోటిని అదుపులో పెట్టుకోవాలి. మీరు డాక్టర్. సాధారణంగా నాకు కోపం రాదు. మీరు మాత్రం ప్రవర్తన నియంత్రించుకోవాలి. ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా పేషెంట్లతో మర్యాదగా నడుచుకోవాలి' అని అన్నారు. ఆ తరువాత ఆసుపత్రి సూపరింటెండెంట్ వైపు చూస్తూ.. 'ఆయన స్థానంలో మరో సీఎమ్ఓను నియమించండి. ఆయన సస్పెన్షన్ ఫైలుపై నేను సైన్ చేస్తాను. వెంటనే ఆయన సస్పెండ్ కావాలి. ఇలా నేను ఎప్పుడూ అమర్యాదగా మాట్లాడింది లేదు. కానీ దీన్ని మాత్రం సహించను' అని మంత్రి ఆదేశించారు.ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విమర్శలు వెల్లువెత్తాయి. మంత్రిపై గోవా పీసీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. మంత్రి తన అధికారదర్పం ప్రదర్శించారని, ఇది తలవంపులు తెచ్చే ఘటన అని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే జోక్యం చేసుకున్న గోవా సీఎం.. డాక్టర్‌ను సస్పెండ్ చేయట్లేదని తాజాగా పేర్కొన్నారు.

# మరణిస్తూ.. ఐదుగురికి కొత్త జీవితం

### బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాల సేకరణ
### ఎయిర్‌లిఫ్ట్ ద్వారా ఢిల్లీకి కిడ్నీ, కార్నియా తరలింపు



బెంగళూరు,: బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలను సేకరించిన వైద్యులు, ఐదుగురికి ప్రాణదానం చేశారు. బెంగళూరు నుంచి ఢిల్లీకి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విమానం ద్వారా శనివారం కిడ్నీ, కార్నియాను తరలించినట్టు ఎయిర్ ఫోర్స్ అధికారి ఒకరు తెలిపారు. బెంగళూరులోని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కమాండ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తికి బ్రెయిన్‌డెడ్ అయినట్టు డాక్టర్లు నిర్ధారించారు. బంధువుల అంగీకారంతో అతని అవయవాలను సేకరించి, ఐదుగురికి జీవితం ప్రసాదించారు. ఓ కిడ్నీ, కార్నియాను ఢిల్లీలోని మిలిటరీ ఆస్పత్రికి ఎయిర్‌లిఫ్ట్ ద్వారా తరలించారు. మరో మూత్రపిండం, కార్నియా, స్కిన్ కోయిలాను బెంగళూరులోని విక్టోరియా ఆస్పత్రికి తరలించారు. బీజీఎస్ గ్లెనిగల్ ఆస్పత్రికి కాలేయాన్ని తరలించారు. జీవన సార్థకత కర్ణాటక సంస్థ సహకారంతో అవయవాలు అవసరమైన వారికి అందించే కార్యక్రమం పూర్తి చేశారు.

# ఒక్క ఓవర్ వేసినా ఖేల్‌ఖతం.. ఇంత రిస్క్ అవసరమా?



ఐదు టెస్టుల కోసం ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టిన భారత జట్టు ఆటగాళ్లు జోరుగా సాధన చేస్తున్నారు. ఫీల్డింగ్, బౌలింగ్, బ్యాటింగ్ డ్రిల్స్‌లో హుషారుగా పాల్గొంటున్నారు ప్లేయర్లు. దీంతో పాటు ఫుట్‌బాల్ లాంటి ఇతర ఆటలు కూడా ఆడుతూ ఫిట్‌నెస్‌ను మరింత పెంచుకుంటున్నారు టీమిండియా స్టార్లు. గాయాలతో సతమతమవుతున్న పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా కూడా సహచరులతో కలసి నెట్ సెషన్స్‌లో చెమటోడ్చుతున్నాడు. అయితే చూడటానికి ఫిట్‌గా కనిపిస్తున్న బుమ్రా ఎన్ని మ్యాచులు ఆడతాడో చెప్పలేని పరిస్థితి. 3 టెస్టులు ఆడతాడని సెలెక్టర్లు అంటున్నా.. అతడు ఒక్క ఓవర్ ఎక్కువ వేసినా డేంజరేనని మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. బుమ్రా ఫిట్‌గా ఉండటం భారత జట్టుకు చాలా ముఖ్యమని లెజెండ్ సౌరవ్ గంగూలీ అన్నాడు. టీమిండియాకు అతడు ప్రధాన ఆయుధమని, అయితే అతడితో సుదీర్ఘంగా బౌలింగ్ చేయించొద్దని సూచించాడు. వికెట్ టేకర్‌గా అతడ్ని వాడుకోవాలని.. రోజులో 12 కంటే ఎక్కువ ఓవర్లు వేయించొద్దని కెప్టెన్ గిల్‌కు సూచించాడు దాదా. ఒక్క ఓవర్ ఎక్కువ వేసినా డేంజరే అన్నాడు. బుమ్రాను కాపాడుకుంటూ ఇతర బౌలర్లతో దూకుడుగా బౌలింగ్ చేయించాలన్నాడు. ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఆశిష్ కౌశిక్ కూడా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు. గతంలో నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో పని చేసిన ఆయన.. బుమ్రాతో చాలా జాగ్రత్తగా ఉండాలని, గాయాల బారి నుంచి అతడ్ని రక్షించుకోవాలన్నాడు.

### జాగ్రత్తలు తప్పనిసరి..

'ఆటగాళ్ల పనిభారం విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి. వర్క్‌లోడ్ విషయంలో జాగ్రత్తగా లేకపోతే గాయాలు తప్పవు. బుమ్రా లాంటి బౌలర్లు ఎంత ఎక్కువ బౌలింగ్ వేస్తే అంత ఇబ్బంది పడతారు. భవిష్యత్తులో వాళ్లు ఇదే రేంజ్‌లో బౌలింగ్ చేయలేరు. పనిభారంతో పాటు ఫీల్డింగ్, బ్యాటింగ్, బౌలింగ్, ట్రెయినింగ్, స్ట్రెంగ్త్ అండ్ కండీషనింగ్.. ఇలా ఆటగాళ్లకు సంబంధించిన ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి' అని ఆశిష్ కౌశిక్ సూచించాడు. బుమ్రాతో ఎక్కువగా బౌలింగ్ చేయించొద్దని, ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటే అంత మంచిది అని పేర్కొన్నాడు

# భారత కెప్టెన్ ఒక సూపర్ స్టార్.. కానీ అతడిని మిస్ అవుతారు




టీమిండియాతో టెస్టు సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ వైస్ కెప్టెన్ ఓలీ పోప్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈ సిరీస్‌లో మైదానంలో ఎంతో యాక్టివ్‌గా ఉండే విరాట్ కోహ్లి సేవలను భారత్ మిస్ అవుతుందని పోప్ అభిప్రాయపడ్డాడు. అదేవిధంగా ప్రస్తుత భారత జట్టులో యంగ్ టాలెంటెడ్ ఆటగాళ్లు ఉన్నారని అతడు కొనియాడాడు. ఇంగ్లండ్ టూర్‌కు ముందు కోహ్లి టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌కు వరకైనా కొనసాగాలని విరాట్‌ను సెలక్టర్లు కోరినప్పటికి అతడు మాత్రం తన మనసును మర్చుకోలేదు. అతడితో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ కూడా రెడ్ బాల్ క్రికెట్‌కు వీడ్కోలు పలికి షాకిచ్చాడు. దీంతో టీమిండియా టెస్టు జట్టు కొత్త కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్ నియమితుడయ్యాడు. అదేవిధంగా సాయిసుదర్శన్, అర్ష్‌దీప్ సింగ్ వంటి యువ ఆటగాళ్లు తొలిసారి భారత టెస్టు జట్టులోకి చోటు దక్కగా.. కరుణ్ నాయర్ ఎనిమిదేళ్ల తర్వాత పునరాగమనం చేశాడు. ఇప్పటికే ఇంగ్లండ్‌పై గడ్డపై అడుగు పెట్టిన భారత జట్టు.. ప్రాక్టీస్‌లో మునిగితేలుతోంది. ఇంగ్లండ్ వంటి కఠిన పరిస్థితుల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలోని యంగ్ టీమిండియా ఎలా రాణిస్తుందో అందరూ ఆతృతగా ఎదురు చూస్తోంది. ఈ నేపథ్యంలో ఓలీ పోప్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "ఇది యువ భారత జట్టు. కానీ ఈ జట్టులో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారు. చాలా మందికి కౌంటీల్లో ఆడిన అనుభవం కూడా ఉంది. అదేవిధంగా కొత్త కెప్టెన్ శుబ్‌మన్ గిల్ టాలెంట్ కోసం మనందరికీ తెలుసు. అతడొక సూపర్ స్టార్. అయితే స్లిప్‌లో నిలబడి ప్రత్యర్థి బ్యాటర్లను ఏకగ్రాతను కోల్పోయేలా చేసే విరాట్ కోహ్లి సేవలను మాత్రం భారత్ కోల్పోతుంది. అయినప్పటికీ భారత జట్టు అన్ని విభాగాల్లో సమతూకంగా ఉంది. వారిని ఎదుర్కొనేందుకు మా ఆటగాళ్లు కూడా సిద్దంగా ఉన్నారు అని చెప్పుకొచ్చాడు. కాగా ఈ సిరీస్‌లో తొలి టెస్టు జూన్ 20 నుంచి 24 వరకు లీడ్స్ వేదికగా జరగనుంది.

# టీమిండియాతో తొలి టెస్టు.. ఇంగ్లండ్ జట్టులోకి 19 ఏళ్ల యువ సంచలనం




భారత్-ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆరంభానికి మరో ఎనిమిది రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. ఈ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు లీడ్స్ వేదికగా జూన్ 20 నుంచి 24 వరకు జరగనుంది. అయితే తొలి టెస్టుకు ముందు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌తో తొలి టెస్టు కోసం 19 ఏళ్ల యువ ఫాస్ట్ బౌలర్ ఎడ్డీ జాక్స్‌కు ఇంగ్లండ్ సెలక్టర్లు పిలుపునిచ్చారు. తొలి టెస్టుకు ఎంపికైన మరో యువ పేసర్ జోష్ టాంగ్ గాయపడడంతో ప్రత్యామ్నయంగా జాక్స్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఇండియా-ఎతో జరిగిన రెండు మ్యాచ్‌ల అనాధికారిక సిరీస్‌లో ఇంగ్లండ్ లయన్స్ తరపున జాక్స్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. నాలుగు ఇన్నింగ్స్‌లలో 4 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా కేఎల్ రాహుల్, యశస్వి జైశ్వాల్‌ను జాక్స్ ఔట్ చేశాడు. కాగా జాక్స్ తన కెరీర్‌లో ఇప్పటివరకు కేవలం రెండు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అవికూడా ఇండియా-ఎపై ఆడినవే.

### వోక్స్‌పైనే భారం..

కాగా తొలి టెస్టుకు ముందు ఇంగ్లండ్ బౌలింగ్ విభాగం చాలా బలహీనంగా కన్పిస్తోంది. ఇప్పటికే గాయం కారణంగా మార్క్‌వుడ్, ఓలీ స్టోన్ ఈ సిరీస్‌కు దూరం కాగా.. అటిన్కిసన్, ఆర్చర్ అందుబాటుపై ఇంకా సందిగ్ధం కొనసాగుతోంది. ఇప్పుడు ఈ జాబితాలోకి టంగ్ కూడా చేరడం ఇంగ్లీష్ జట్టు మెనెజ్‌మెంట్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. ఇంగ్లండ్ బౌలింగ్ భారాన్ని క్రిస్ వోక్స్ మోయనున్నాడు. వోక్స్, కార్స్, సామ్ కుక్ ఫ్రంట్‌లైన్ సీమర్లగా ఉన్నారు.

### భారత్‌తో తొలి టెస్టుకు ఇంగ్లండ్ జట్టు

బెన్ స్టోక్స్ (కెప్టెన్), షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడాన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, ఓల్లీ పోప్, జో రూట్, జామీ స్మిత్ (వికెట్ కీపర్), జోష్ టంగ్, క్రిస్ వోక్స్, జాక్

# టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న సౌతాఫ్రికా.. ప్లేయింగ్ జట్లు ఇవే




ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఎదురుచూస్తున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2025 ఈ రోజు ప్రారంభం అయింది. ఈ టెస్టు మ్యాచులో టాస్ గెలిచిన సౌతాఫ్రికా జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ఆస్ట్రేలియా జట్టు మొదట బ్యాటింగ్ చేయనుంది. అయితే ఇరు జట్లలోను కీలక ప్లేయర్లు మొత్తం ఐపీఎల్ 2025లో భీకర ఫామ్ కనబరిచిన తర్వాత.. ఈ టెస్ట్ ఫైనల్ మ్యాచ్ కోసం తిరిగి వెళ్లిపోయారు. దాదాపు 20 రోజుల నుంచి ఇరు జట్ల ప్లేయర్లు ఈ ఫైనల్ కోసం ప్రాక్టీస్ చేస్తున్న విషయం తెలిసిందే.

### రెచ్చిపోయిన డక్కెట్, స్మిత్.. విండీస్‌పై టీ20 సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన ఇంగ్లాండ్

అయితే టాస్ అనంతరం సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా మాట్లాడుతూ.. ఓవర్ హెడ్ పరిస్థితులను చూసి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నామని అన్నారు. ఇది మంచి పిచ్ లాగా కనిపిస్తుంది. జట్టును మార్చడానికి చాలా ఆలస్యమైంది. ఈ మ్యాచ్ కోసం మంచి జట్టును తీసుకున్నాము. జట్టులోని 15 మంది ఆటగాళు చాలా నమ్మకంగా ఉన్నారు. లార్డ్స్ పట్ల మా అందరికీ కొంత విధేయత ఉంది. ఇది ఒక భారీ ఫైనల్.. ఎలాగైనా గెలిచి తీరాలనే కసితో ఆడబోతున్నాము అని చెప్పుకొచ్చాడు.

### కెప్టెన్ గా గిల్...కమిన్స్, బెన్ స్టోక్స్ రికార్డ్స్ బ్రేక్

పాట్ కమ్మిన్స్: ముందుగా బ్యాటింగ్ చేయడం సంతోషంగా ఉంది. ప్రిపరేషన్ వారీగా చూసుకుంటే ఇది అవాస్తవంగా ఉన్నప్పటికి.. టైటిల్ కోసం చాలా కష్టపడి పని చేస్తున్నాము. బిజీ షెడ్యూల్‌లో ప్లేయర్లు ఆడుతున్న కొద్దీ అలవాటు పడతారు. మాకు దాదాపు 10 రోజుల ప్రిపరేషన్ దక్కింది. దీంతో మేము ఫైనల్ మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాము. మా ప్లేయర్లపై ఎటువంటి ఒత్తిడి లేదు. మేము ఇంతకు ముందు ఇక్కడ చాలా మ్యాచులు ఆడి గెలిచాము. ఈ వారం అంతా మరోసారి అటువంటి విజయ క్షణాన్ని ఆస్వాదించడమే మా ముందున్న కర్తవ్యం కెప్టెన్ పాట్ కమ్మిన్స్ అని చెప్పుకొచ్చాడు.

శ్రేయాస్ అయ్యర్ కు అన్యాయం.. బీసీసీఐపై దాదా సీరియస్

దక్షిణాఫ్రికా (ప్లేయింగ్ ఐడెన్ మార్క్రమ్, ర్యాన్ రికెల్టన్, ట్రిస్టన్ స్టబ్స్, టెంబా బావుమా(కెప్టెన్), డేవిడ్ బెడింగ్‌హామ్, కైల్ వెర్రైన్(కెప్టెన్), వియాన్ ముల్డర్, మార్కో జాన్సెన్, కేశవ్ మహారాజ్, కగిసో రబాడ, లుంగీ నిగిడి

### సౌత్రాఫికా, ఆస్ట్రేలియా మధ్య కీలక పోరు.. గెలుపెవరిది!

ఆస్ట్రేలియా (ప్లేయింగ్ ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లాబుస్చాగ్నే, స్టీవెన్ స్మిత్, ట్రావిస్ హెడ్, కామెరాన్ గ్రీన్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ కారీ, పాట్ కమ్మిన్స్(కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, జోష్ హాజిల్‌వుడ్

# గిల్ సేనను రెచ్చగొడుతున్న ఇంగ్లండ్.. కోహ్లి లేడనే ధైర్యంతో..!




ఐదు టెస్టుల సిరీస్ కోసం ఇంగ్లండ్‌కు వెళ్లిన భారత జట్టుపై అప్పుడే అటాకింగ్ మొదలైంది. గిల్ సేనను రెచ్చగొడుతోంది ఇంగ్లండ్. కోహ్లి లేడనే ధైర్యంతో ఇంగ్లీష్ ప్లేయర్లు, సీనియర్లు రెచ్చిపోతున్నారు. టీమిండియాతో మ్యాచ్ అంటే చాలు.. బడా బడా జట్లు కూడా భయపడతాయి. దీనికి మెన్ ఇన్ బ్లూ అన్ని విభాగాల్లో బలంగా ఉండటం ఒక కారణమైతే.. మాటలతో ప్రత్యర్థుల బెండు తీసే విరాట్ కోహ్లి టీమ్‌లో ఉండటం మరో కారణమని చెప్పాలి. అపోజిషన్ టీమ్స్ రెచ్చిగొట్టినా ఒకప్పుడు భారత ఆటగాళ్లు చూసీ చూడనట్లు ఉండేవారు. బ్యాట్, బంతితోనే వాళ్లకు సమాధానం ఇచ్చేవారు. కానీ కోహ్లి మాత్రం మాటకు మాట అన్నట్లు దూకుడుగా వ్యవహరిస్తూ ప్రతర్థుల వెన్నులో వణుకు పుట్టించేవాడు. దీంతో మన జట్టుతో పెట్టుకోవాలంటే అంతా భయపడేవారు. కానీ పరిస్థితులు వేగంగా మారిపోయాయి. టెస్టుల నుంచి కోహ్లి తప్పుకోవడంతో భారత జట్టును లక్ష్యంగా చేసుకొని రెచ్చిపోతున్నారు ప్రత్యర్థులు.

### రెచ్చగొడుతున్నారు..

ఇంగ్లండ్ స్టార్ ఓలీ పాప్ తాజాగా మన టీమ్‌ను లక్ష్యంగా చేసుకొని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా బలంగా ఉందని.. కానీ విరాట్ కోహ్లిని మిస్ అవుతున్నామని అన్నాడు. స్లిప్స్‌లో నిల్చొని కోహ్లి చేసే ఇకఇకలు, పకపకలు ఇకపై చూడలేమంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించాడు పాప్. 'భారత జట్టు నిండా కుర్రాళ్లే




ఉన్నారు. కానీ వాళ్లు చాలా ప్రతిభావంతులు. టీమిండియా నూతన సారథి శుబ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు. అయితే కోహ్లి లేని లోటు కనిపిస్తోంది. విరాట్ లేకపోయినా ఆ టీమ్‌లో టాలెంట్‌కు కొదువలేదు. ఈ సవాల్‌కు మేం సిద్ధంగా ఉన్నాం' అని పాప్ స్పష్టం చేశాడు.

### ఇకఇకలు-పకపకలు..

ఒకవైపు భారత జట్టు బలంగా ఉందని అంటూనే.. మరోవైపు కోహ్లి ఇకఇకలు, పకపకలు మిస్ అవుతామంటూ సెటైర్ వేశాడు పోప్. దీంతో అతడి వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో నెటిజన్స్ సీరియస్ అవుతున్నారు. విరాట్ లేడనే ధైర్యంతోనే ఇంగ్లండ్ ఓవరాక్షన్ చేస్తోందని.. గిల్ సేన వాళ్లకు చుక్కలు చూపించడం ఖాయమని అంటున్నారు. జైస్వాల్, బుమ్రా లాంటి వాళ్లు ఆటతీరుతోనే కాదు నోటితోనూ ప్రత్యర్థులకు ఇచ్చిపడేస్తారని చెబుతున్నారు. కాగా, భారత్-ఇంగ్లండ్ మధ్య 5 టెస్టుల సిరీస్ జూన్ 20 నుంచి మొదలవనుంది. ఈ నేపథ్యంలోనే టీమిండియాను లక్ష్యంగా చేసుకొని ఇంగ్లండ్ ప్లేయర్లు, సీనియర్లు నోటికి పని చెబుతున్నారు.

# ఆ ఒక్క పని చేస్తే తిరుగుండదు.. గిల్‌కు గంగూలీ సూచన!

టీ20ల మాయ నుంచి ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్న క్రికెట్ అభిమానులు.. ఇకపై సుదీర్ఘ ఫార్మాట్ మ్యాచుల్ని చూసి ఎంజాయ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇవాళ నుంచి ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌కు తెరలేవనుంది. త్వరలో భారత్-ఇంగ్లండ్ నడుమ 5 టెస్టుల సిరీస్ షురూ కానుంది. ఈ సిరీస్ కోసం ఇప్పటికే ఇంగ్లీష్ గడ్డకు చేరుకున్న టీమిండియా ఆటగాళ్లు జోరుగా సాధన చేస్తున్నారు. స్టోక్స్ సేన బెండు తీయాలని.. సొంతగడ్డ మీద వాళ్లను మట్టికరిపించాలని చూస్తున్నారు. ఈ తరుణంలో భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆ ఒక్క పని గనుక చేసినట్లయితే టీమిండియాకు తిరుగుండదని, సిరీస్ మెన్ ఇన్ బ్లూకేనని అన్నాడు.

### అప్పుడే ఆడించాలి..

బ్యాటింగ్ యూనిట్ కలసికట్టుగా రాణించడం, పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌గా ఉండటం.. ఈ రెండూ టీమిండియాకు చాలా ముఖ్యమని గంగూలీ అన్నాడు. బుమ్రా ఫిట్‌గా ఉండి, బ్యాటర్లు అదరగొడితే భారత్‌కు ఎదురుండదని చెప్పాడు. ఈ రెండు విషయాలపై కెప్టెన్ గిల్‌తో పాటు టీమ్ మేనేజ్‌మెంట్ ఎక్కువగా దృష్టి సారించాలని దాదా సూచించాడు. బుమ్రా టీమ్‌కు ప్రధాన ఆయుధమని, అయితే అతడితో సుదీర్ఘ స్పెల్స్ వేయించలేమని తెలిపాడు. వికెట్ టేకర్‌గా పరిగణించి అతడ్ని అవసరమైన సమయంలోనే రంగంలోకి దింపాలని సలహా ఇచ్చాడు దాదా.

### అంతకుమించి నో బౌలింగ్..

'బుమ్రా ఆడటం భారత్‌కు చాలా అవసరం. అతడ్ని ఫిట్‌గా




ఉంచాలి. బుమ్రా సుదీర్ఘంగా బౌలింగ్ వేయడం సాధ్యం కాదు. ఈ విషయాన్ని గిల్ అర్థం చేసుకోవాలి. అతడ్ని వికెట్ టేకర్‌గా వాడుకోవాలి. ఒక రోజులో 12 ఓవర్లకు మించి అతడితో బౌలింగ్ చేయించకూడదు. ఇతర బౌలర్లతో దూకుడుగా బౌలింగ్ చేయించాలి. అవసరమైనప్పుడు మాత్రమే బుమ్రా చేతికి బంతిని ఇస్తూ అతడ్ని కాపాడుకోవాలి. అయితే పిచ్, వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని చూస్తే ఈ సిరీస్‌లో ఇంగ్లండే ఫేవరెట్. కానీ బ్యాటర్లు రాణించి, బుమ్రా ఫిట్‌గా ఉంటే భారత్‌కు తిరుగుండదు. టీమిండియా గెలుస్తుందనే నమ్మకం ఉంది' అని గంగూలీ చెప్పుకొచ్చాడు.

# మరోసారి చెలరేగిన బుడ్డోడు - 90 బంతుల్లో 190 పరుగులతో విజృంభణ!




2025లో తన బ్యాటింగ్‌తో అందరిని ఆశ్చర్యపరిచిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. నేషనల్ క్రికెట్ అకాడమీ నిర్వహించిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో వైభవ్ అదిరిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 90 బంతుల్లో 190 పరుగులు నమోదు చేస్తూ సిక్సుల వర్షం కురిపించాడు. ఈ యువ క్రికెటర్ బ్యాటింగ్ చాతుర్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. లో తన ఆటతీరుతో అందరినీ మెప్పించిన వైభవ్‌కు భారత్ అండర్-19 జట్టులో చోటు లభించింది. జూన్ 24 నుండి జూలై 23, 2025 వరకు ఇంగ్లాండ్‌లో పర్యటించనున్న ఈ జట్టు ఐదు యూత్ వన్డేలు, రెండు నాలుగు రోజుల మ్యాచ్‌లు, ఒక ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. సీఎస్కే యువ స్టార్ మరియు జట్టుకెప్టెన్ ఆయుష్ మాత్రేతో కలిసి వైభవ్ ఓపెనర్‌గా ఇన్నింగ్స్ ఆరంభించనున్నాడు.

### ఇంగ్లాండ్ టూర్ - డబుల్ డోస్ క్రికెట్:

ఇంగ్లాండ్‌లో ఇప్పుడు క్రికెట్ సందడి నెలకొంది. జూన్ 20న సీనియర్ భారత జట్టు తొలి టెస్ట్ మ్యాచ్ ఆడనుండగా, అంతకుముందు వార్మప్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. అంతేకాకుండా, యువ భారత అండర్-19 జట్టు ఇంగ్లాండ్ పర్యటనపై ఉంది. ఈ నేపథ్యంలో వైభవ్ ఆడిన విధ్వంసకర ఇన్నింగ్స్ భారత క్రికెట్ ప్రపంచంలో ప్రశంసలు అందుకుంటోంది. ఈ ప్రదర్శనతో వైభవ్ పేరు మరోసారి దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. వయసు చిన్నదైనా, వైభవ్ ఆడే ఇన్నింగ్స్‌లు మాత్రం సీనియర్ ప్లేయర్లను కూడా తలపిస్తున్నాయి!

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com